# RAF SECTOR

## NEWS CLIP

08/11/18

**TO SERVE HUMANITY WITH SENSITIVE POLICING**

**Dainik Jagran (Meerut)**

# पांच सेक्टरों में बंटा शहर पीएसी तैनात

## पुलिस और आरएएफ भी नजर रखेगी

जागरण संवाददाता, मेरठ : दीपावली को लेकर पुलिस-प्रशासन ने मुकम्मल सुरक्षा व्यवस्था की है। एसपी सिटी रणविजय सिंह ने बताया कि दीपावली, गोवर्धन पूजा और भैयादूज पर सुरक्षा के मजबूत बंदोबस्त हैं। सर्किल के हिसाब से शहर को पांच सेक्टरों में बांटकर थाना पुलिस के अलावा पीएसी और आरएएफ के जवान तैनात किए हैं। 46 चेकिंग प्वाइंट्स बनाए हैं। हर थाने में गश्त करने वाली पीआरवी, डायल-100 वाहन और फैंटम को भी बाजारों व अतिव्यस्त स्थानों पर फोकस रखने के निर्देश हैं। हेल्पलाइन भी जारी कर दी है।

**पांच बाजारों पर खास नजर**

शहर के आबूलेन, सदर बाजार, सेंट्रल मार्केट, लालकुर्ती पैंठ और कंकरखेड़ा मार्केट पर विशेष नजर है। यहां चेकिंग के साथ प्रत्येक गतिविधि पर नजर होगी। बाजारों में महिला पुलिसकर्मी सादा कपड़ों में रहेंगी। घुड़सवार पुलिस भी निगरानी रखेगी।

**यहां भी रहेगी चौकसी**

बेगमपुल, जीरोमाइल, फैज-ए-आम, रेलवे रोड चौराहा, हापुड़ अड्डा, ईदगाह चौक, भूमिया पुल, पुराना गेट, तेजगढ़ी चौराहा, पीवीएस मॉल, सेंट्रल मार्केट, आबूलेन मार्केट, शॉप्रिक्स मॉल और घंटाघर आदि स्थानों पर भी विशेष निगरानी होगी।

**ये है व्यवस्था**

एसपी सिटी ने बताया कि एक कंपनी आरएएफ, एक प्लाटून पीएसी के अलावा विभिन्न कार्यालयों में तैनात 50 कांस्टेबल को भी बाजारों में लगाया है। पुलिस लाइन से 10 दारोगा, 50 सिपाही और एक घुड़सवार पुलिसकर्मी तैनात रहेंगे। थाना पुलिस अपने-अपने क्षेत्र में नजर रखेगी।

**आपात स्थिति में इन नंबरों पर करें कॉल**

पुलिस : 100

फायर : 101 (0121-2643600, 9454418747)

मेडिकल : 102

**सेक्टर प्रभारियों के नंबर**

| | |
|---|---|
| ब्रह्मपुरी | 9454401580 |
| कैंट | 9454401581 |
| सिविल लाइन | 9454401582 |
| कोतवाली | 9454401579 |
| दौराला | 9454401588 |

**व्यवस्था बनाने को एक दर्जन मजिस्ट्रेट तैनात**

दीवाली पर शहरी क्षेत्र में व्यवस्था बनाने के लिए डीएम अनिल ढींगरा ने एक दर्जन मजिस्ट्रेटों की तैनाती की है। मजिस्ट्रेट दिन और रात में संवेदनशील स्थलों पर शांति व्यवस्था कायम रखने में पुलिस के साथ तैनात रहेंगे। व्यवस्था कायम करने के लिए शहर को छह सेक्टरों में बांटा गया है। सभी स्थलों का मुख्यालय भी बनाया गया है। जहां मजिस्ट्रेट बैठकर निगरानी करेंगे और किसी भी अप्रिय घटना होने पर मौके पर पहुंचकर स्थिति नियंत्रित करेंगे। हालांकि अधिकारियों की मुख्य जिम्मेदारी शहर के भीड़ भरे बाजारों में व्यवस्था कायम रखने की है। तैनात किए गए मजिस्ट्रेट सुबह आठ से रात आठ बजे और रात आठ से सुबह आठ बजे तक तैनात रहेंगे।

Andhra Jyothi (TS)

# ఎన్నికల్లో భాగంగా ఫ్లాగ్ మార్చ్



ఫ్లాగ్ మార్చ్‌లో ఆసిఫ్‌నగర్ ఏసీపీ నంద్యాల నర్సింహారెడ్డి తదితరులు

**కార్వాన్, నవంబర్ 6 (ఆంధ్రజ్యోతి):** ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఆసిఫ్‌నగర్ ఏసీపీ నంద్యాల నర్సింహారెడ్డి తెలిపారు. మంగళవారం టప్పాచబుత్ర పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆయా ప్రాంతాల్లో సీఐ రాగం రవీందర్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ పోలీస్‌స్టేషన్ నుంచి ప్రారంభమైన గుడిమల్కాపూర్ శివబాగ్ చౌరస్తా, మురాదనగర్, జిర్రా తదితర ప్రాంతాల గుండా కొనసాగింది. ఎన్నికల్లో భాగంగా ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహించినట్లు ఏసీపీ నర్సింహారెడ్డి తెలిపారు. ఎన్నికల సందర్భంగా గట్టి బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఎవరు ఎలాంటి పుకార్లు నమ్మవద్దని ఆయన సూచించారు. ప్రతీ ఒక్కరు తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమంలో పలువురు పోలీసులు పాల్గొన్నారు.

## హుమాయున్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో...

**మెహిదీపట్నం, నవంబర్ 6 (ఆంధ్రజ్యోతి):** ఎన్నికల సమయం ఓ ప్రక్క, మరో ప్రక్క పండగల సీజన్ కావడంతో శాంతి భద్రతలను పరిరక్షించేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగానే హుమాయున్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం రాత్రి ప్రత్యేక పోలీస్ బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు.

హుమాయున్‌నగర్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో కైలాస్‌నగర్, హుమాయుణ్‌నగర్, పోచమ్మబస్తీ, అహ్మద్‌నగర్, ఫస్ట్ లాన్సర్, ఈద్‌గా గ్రౌండ్, ఎమ్.జీ.నగర్, చాచానెహ్రూ పార్కు, మాసాబ్ ట్యాంక్ ప్రాంతాల్లో గస్తీ తిరిగారు.

## Enadu (TS)

# ఫలక్‌నుమాలో పోలీసుల కవాతు



ఫ్లాగ్‌మార్చ్‌లో పాల్గొన్న అధికారులు, సిబ్బంది

**చాంద్రాయణగుట్ట, న్యూస్‌టుడే:** త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతలపై ప్రజల్లో భరోసా కలిగించడానికి ఫలక్‌నుమా పోలీసుస్టేషన్ పరిధిలో మంగళవారం పోలీసు సిబ్బంది ఫ్లాగ్‌మార్చ్(కవాతు) నిర్వహించారు. ఫారూఖ్‌నగర్ నుంచి ప్రారంభమైన ఫ్లాగ్‌మార్చ్ పటేల్‌హోటల్, హారాపహాడ్, ముఖద్దర్‌హోటల్, వట్టేపల్లి, టీటీకాచష్మా, తీగలకుంట, జహానుమా, షమాటాకీస్, బాయ్స్ టౌన్ పాఠశాల, గోశాల మీదుగా షంషీర్‌గంజ్ వరకు సాగింది. ఫ్లాగ్‌మార్చ్‌లో ఫలక్‌నుమా ఏసీపీ అబ్దుల్ రషీద్, ఫలక్‌నుమా ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాస్‌రావు తోపాటు సుమారు 120 మంది ఆర్ఎఎఫ్, స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాహనాల తనిఖీలు కూడా నిర్వహించారు.

## Namaste Telangana (TS)

# హుమాయూన్‌నగర్‌లో ఫ్లాగ్ మార్చ్



తెలంగాణ అసెంబ్లీకి సాధారణ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆసిఫ్‌నగర్ పోలీస్ డివిజన్ ఏసీపీ నంద్యాల నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం హుమాయూన్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఏసీపీ నంద్యాల నర్సింహారెడ్డి పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ సునీల్ ఆధ్వర్యంలో ఆర్‌ఏఎఫ్ బలగాలతో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. అదనపు ఇన్‌స్పెక్టర్ నారాయణ రెడ్డి, ఎస్‌ఐలు మన్సూర్ అలీ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. – మెహిదీపట్నం

**Namaste Telangana (TS)**

# లంగర్‌హౌస్‌లో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

లంగర్‌హౌస్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి ఏసీపీ నం ద్యాల నర్సింహారెడ్డి పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ సీహె చ్. శ్రీనివాస్ ఆధ్వర్యం లో ఆర్ఎఫ్ బలగాలతో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. అదనపు ఇన్‌స్పెక్టర్ యాదయ్యగౌడ్, ఎస్సై బాలస్వామి, రవీందర్,శ్రీను, కవిఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

-మెహిదీపట్నం

## ఫిరోజ్‌ఖాన్

ాంపల్లి నియోజకవర్గంలో
తమకే దక్కుతుందని టీపీ
న్నారు. ఏసీ గార్డ్స్‌లోని తన
మావేశంలో మాట్లాడుతూ
విజయం సాధిస్తూ వస్తోం
ఎత్తున బోగస్ ఓట్లు ఉన్నా
కూడా ఫిర్యాదు చేయడం
ాగేందుకు గాను పోలింగ్
చేయాలని, రికార్డైన అన్ని
భ్యర్థులకు అందజేయాలని
లు నివారించాలని కోరారు.



Andhra Jyothi (TS)

# ఫలక్‌నుమాలో పోలీసుల ఫ్లాగ్‌మార్చ్

**చాంద్రాయణగుట్ట, నవంబర్ 6 (ఆంధ్రజ్యోతి):** త్వరలో జరగనున్న ఎన్నికలు, బుధవారం దీపావళి పండుగ ఉండడంతో ఫలక్‌నుమా పోలీస్‌స్టేషన్ పరిధిలో పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఫలక్‌నుమా ఏసీపీ డాక్టర్ ఎం.ఎ రషీద్ నేతృత్వంలో 120 మంది పోలీసులు ఫారూక్‌నగర్, పటేల్ హోటల్, పట్టేపల్లి, టీటీకా ఛస్మా, తీగలకుంట, గుడికా దవాఖానా, షమా టాకీస్, గోశాల తదితర ప్రాంతాల్లో సుమారు 5 కిలోమీటర్ల మేర ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి రోజు వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామని, రౌడీ షీటర్లపై నిఘా ఉంచామని ఏసీపీ తెలిపారు.



ఫ్లాగ్‌మార్చ్‌లో పాల్గొన్న ఫలక్‌నుమా పోలీసులు

Sakshi (TS)

# ఓటర్లకు భరోసా కల్పించేందుకే పోలీసు కవాత్



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

చాంద్రాయణగుట్ట: రాబోయే అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకొని స్టేషన్ పరిధిలో అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకుంటున్నామని ఫలక్‌నుమా ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాసారావు అన్నారు. ఫలక్ నుమా పీఎస్ పరిధిలోని ఫలక్‌నుమా, ఫాతిమా నగర్, బీబీ కా చష్మా, వికలాంగుల కాలనీ, జహనుమా, గుడి కా దవాఖానా, తీగల కుంట, అచ్చిరెడ్డి నగర్ తదితర బస్తీలలో మంగళవారం ర్యాపిడ్ యాక్షన్ బలగాలతో పోలీసు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిపేందుకు ఇప్పటి నుంచే అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే రౌడీషీటర్లు, అనుమానితులను బైండో వర్ చేశామన్నారు. సున్నిత, అతి సున్నిత స్టేషన్ల పరిధిలో కేంద్ర బలగాలను రంగంలోకి దింపుతా మన్నారు.ఓటర్లు స్వచ్ఛందంగా వచ్చి ఓటు వేసేం దుకు తాము అండగా ఉన్నామని తెలిపేందుకే ఈ కవాతు నిర్వహిస్తున్నామని తెలిపారు. సంద ర్భంగా వాహనాలను కూడా తనిఖీ చేశారు. ఎస్ ఐలు రమేష్ నాయక్, గౌకారి తదితరులు పాల్గొన్నారు.

## Photos of Deployment/ Fam-Ex Of RAF











**सी0आर0पी0एफ0 सदा अजेय, भारत माता की जय।**